## మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి !

(మొదటిపేజీ తరువాయి)

సమంజసమని ఆమె ప్రశ్నించారు. అలాగే అంగన్వాడీ కేంద్రానికి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి నిధుల నుంచి రూ.4 లక్షలు, ఎంపీపీ జున్ను పద్మావతి నిధుల నుంచి రూ.4 లక్షలు ఖర్చు చేశామని, ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనం నిర్మించిన స్థలం గతంలో పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం గ్రామస్తులందరూ కులాల వారీగా డబ్బులు పోగు చేసి కొనుగోలు చేసిన స్థలం, గతంలో ఇక్కడ పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం ఈ స్థలాన్ని కొనుగోలు చేయగా పాత స్థలంలోనే పెద్దమ్మ గుడి నిర్మాణాన్ని ఏర్పాటు చేయగా ఈ స్థలం ఖాళీగా ఉండడంతో ఇక్కడ గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆమె అన్నారు. హెల్త్ సబ్ సెంటర్‌కు రూ.20 లక్షలు ఖర్చు చేసి నిర్మించగా అదనంగా తాను రూ.2 లక్షలు ఖర్చు చేశానని శరత్ రెడ్డి చెప్పడం ఎంత వరకు కరెక్టు అని ఆమె ప్రశ్నించారు. సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది అన్నట్లుగా కొందరి పోకడ ఉన్నదని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు గోవర్ధన్ రెడ్డి, పెంటయ్య, కురుమన్న, ఎస్. కురుమన్న, ఎస్.పెంటన్న, రాములు, ఆశన్న, మొగిలన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ 4 కాలువ ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చాకలి పల్లి గ్రామ సమీపంలో డి 8 కాలువ ద్వారా 4 మైనర్ కాలువ ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రోత్సా హంతో సోమవారం కాంగ్రెస్ నా య ్ ు క ్ ు ల ు ప్రారంభించారు ఈ కాలువ నుండి చాకలపల్లి మూడు కుంటలు నిండి ఏదుట్ల చెరువుకు నీళ్లు వెళ్తాయని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి వివరించారు చాకలి పల్లి రైతులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## గురుకుంటలో ఉపాధి హామీ సామాజిక తణిఖీ



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులో పూడిక తీత వన నర్సరీ క్రీడా ప్రాంగణం సంబంధించిన నిధుల కేటాయింపు గురించి గత రెండు సంవత్సరాలుగా జరిగిన పనులు రోజు కూలీలపై కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో సామాజిక తణిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సామాజిక తణిఖీలో భాగంగా యంపీడీఓ జయరాం నాయక్ హాజరై ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన నిధుల ఉపయోగంపై ఆరా తీశారు.ఎస్ ఆర్ పీ మహేందర్ మాట్లాడుతూ గురుకుంట గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.వాటికి సంబంధించిన నిధుల కేటాయింపు గురించి వివరంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి గ్రామ పంచాయతీ కార్యదర్శి డీ ఆర్ పీ లు జగదీష్ నరేష్ గ్రామ నాయకులు ఉపాధి హామీ కూలీలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** పెన్షన్ భిక్ష కాదు. ఉద్యోగి హక్కు అని నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని టీ.ఎస్.యు.టీ.ఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్.కిష్టయ్య డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్‌టిఎఫ్ఐ)25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద సోమవారం ఎస్ టి ఎఫ్ఐ ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. విద్యారంగంలో దేశవ్యాప్త సమస్యలపై చరిత్రాత్మకంగా ఏర్పడి జాతీయస్థాయి ఉద్యమాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యకు కేంద్రంలో 10 శాతం బడ్జెట్ కేటాయించాలని,రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యను కేంద్రం హైజక్ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సి.పి.ఎస్.) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కె.రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్శిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్, జిల్లా కార్యదర్శులు కనకమ్మ, హేమంత్ కుమార్, జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా... కార్మికులకు పస్తులు తప్పడం లేదు..

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం జీతాలు రాక పస్తులు తప్పడం లేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని వనపర్తి జిల్లాలో ఉన్న ఆత్మకూర్, వీపనగండ్ల, రేవల్లి, ఖిల్లా ఘనపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ ,సూపర్వైజర్ కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్ ఈఎస్ఐ లో కూడా అప్డేట్స్ చూయించడం లేదని, దీంతో కార్మికుల వాటా ప్రతినెల వేతనంలో కటింగ్ అవుతున్న ఎంత జమ అవుతుందో తెలియని దుస్థితి నెలకొన్నదని అన్నారు. వెంకటయ్య సెక్యూరిటీ ఏజెన్సీస్ కాంట్రాక్టర్ తీసుకున్నప్పటి నుండి ఇదే తంతు కొనసాగుతుందని, వేతనాలు లేక కార్మికులు నెలవారి ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు, ఈఎంఐలు, పొదుపు సంఘాల అప్పులు చెల్లించలేక ప్రైవేట్ అప్పుల ఊబిలో కూరుకుపోయారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులకు వేతన బడ్జెట్ విడుదల చేసి కార్మికులకు వేతనాలు అందించాలని, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న వెంకటయ్య ఏజెన్సీ నిర్వాహకులపై విచారణ జరిపి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక ఆరోగ్య కేంద్రాల కార్మికులు సత్తార్, బాలరాజ్, అనిల్, అరుణ్, ఇందిరా, రేణుక, మన్నెమ్మ,ఆశ బి, వెంకటమ్మ, నారాయణమ్మ, పార్వతమ్మ, జహీర బేగం,చెన్నమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా మక్తల్ బంద్






**మక్తల్ మేజర్ న్యూస్ :** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ ఐక్యవేదిక ఇచ్చిన స్వచ్ఛంద బంద్ మక్తల్ పట్టణంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ వీధుల గుండా నల్లజానమ్మ దేవాలయం నుంచి చేపట్టిన శాంతియుత నిరసన ర్యాలీలో హిందువులతో పాటు స్థానికులు, వ్యాపారులు, విద్యార్థులు రాజకీయనాయకులు కదం తొక్కారు. సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ అనే బ్యానర్ ను ప్రదర్శిస్తూ.. నేతలు, వ్యాపారులు, యువకులు ముందుకు కదిలారు. అనంతరం 167వ జాతీయ రహదారిపై స్వామి వివేకానంద చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి రాస్తారోకో, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ముక్తకంఠంతో ఖండించారు. దాడులకు పాల్పడుతున్న విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలన్నారు. అదేవిధంగా బంగ్లా పరిస్థితులు భారతదేశంలో తలెత్తకుండా హిందువులంతా ఐక్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాలు ,మక్తల్ హిందూ ఐక్య వేదిక సభ్యులు ఆడేం శ్రీనివాసులు, వాకిటి రమేష్, చీరాల రామ్ మాధవ్, ఆర్. మంజునాథ్, బి .నీలవర్ధన్ రెడ్డి,వంశీ ,వినయ్ , కృష్ణమూర్తి ,భీమేష్ ,విజయ్ కృష్ణ ,ఎం.మూర్తి ,బి.రాజశేఖర్ రెడ్డి ,కర్ని స్వామి,శంకరోల్లా రవి ,వివిధ పాఠశాలల విద్యార్థులు కళాశాల విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొల్కమోళ్ళ బాలక్రిష్ణ గౌడ్‌కి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ సేవా పురస్కారం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ వాసి అయినటువంటి యువ రచయిత%ు%రంగస్థల నటుడు మొల్కమోళ్ళ బాలక్రిష్ణ గౌడ్ కి జై గౌడ సేన జాతీయ కమిటీ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంబిదొడ్డి కొమరయ్య ఆడిటోరియంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏకపాత్రాభినయములో పాపన్న గౌడ్ యొక్క శౌర్య పరాక్రమములను ప్రదర్శించి అలరించినందుకు గాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డును అందజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సినిమా హీరో జైహింద్ గౌడ్,జబర్దస్త్ ఫేం సినిమా నటుడు అధిరే అభి గౌడ్,జై గౌడ్ సేన జాతీయ కమిటీ అధ్యక్షుడు మోర్ల ఏడు కొండలు గౌడ్ సమక్షంలో ఈ యొక్క అవార్డుని స్వీకరించడం పట్ల బాలక్రిష్ణ గౌడ్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతియొక్క బహుజన బిడ్డ బాధ్యత అని తెలియజేశారు.మొల్కమోళ్ళ బాలక్రిష్ణ గౌడ్ కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం లభించడం పట్ల ధన్వాడ గౌడసంఘ సభ్యులు,వివిధ బహుజన కులాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ%ు%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన గౌడ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పూరి గుడిసెల వాసులకు పాలిథిన్ కవర్ల పంపిణీ



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గత వారంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పూరి గుడిసెలు, పెంకుటిల్ల పై కప్పడానికి పాలిథిన్ కవర్లు అందజేయాలని బాదితుల కోరిక మేరకు స్థానిక నాయకుల స్థానిక %మీూా% జి.మధుసుదన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా బాధితులకు అందజేయాలని పాలిథిన్ కవర్లను పంపించగా వాటిని సోమవారం స్థానిక కాంగ్రెస్ నేతలు బాధిత కుటుంబాలకు పాలిథిన్ కవర్లను అందజేశారు.ముసురు వర్షాల కారణంగా తమ ఇల్లు పై కప్పు నుంచి నీరు కారుతుండడంతో ఇబ్బందులు పడ్డామని స్థానిక ఎమ్మెల్యే పాలిథిన్ కవర్లను అందజేసినందుకు బాధితులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ పంపిణీ చేసిన వారిలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి .మహమూద్, దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి బాలరాజు, ఎస్.శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,కార్యదర్శి జి.ప్రతాప్, ఎస్.అశోక్, ఎల్ఎం.రాజు. గౌస్ ,ప్రవీణ్, హరీష్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 60శాతం రిజర్వేషన్ మహనీయుల చిత్రపటానికి వినతి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బీసీలకు 60శాతం రిజర్వేషన్ లు కల్పించాలని మండల కేంద్రములో బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ సాహు మహారాజు చిత్రపటానికి వినతి పత్రాన్ని సమర్పించారు.సోమవారం మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో యన్మంగండ్ల జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు హాజరై ప్రసంగించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ విద్యార్థులకు భవిష్యత్తును నిండా ముచుతున్నారని అన్నారు బీసీ లకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని 60శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజిస్ట్రేషన్ లు కల్పించాలని కోరారు.ప్రతి మండల కేంద్రము లో మహనీయుల పూలే అంబేద్కర్ సాహు మహారాజు విగ్రహాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింహులు మాజీ జడ్పీటీసీ ఇందిరాదేవి ఎస్ మల్లేష్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ గండు చెన్నయ్య లక్ష్మయ్య రూపావతి సతీష్ ఆంజనేయులు యాదవ్ హరికృష్ణ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలోకి వాహనాలు నిషేధం

### - జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్ణయం



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చి సామాన్య భక్తులైన వీఐపీలైన బయట ప్రదేశంలో ఏర్పాటు చేసే వాహనాల పార్కింగ్ లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు సోమవారం నుండి బయట ప్రదేశంలో సామాన్య భక్తుల కొరకు ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ స్థలంలోని విఐపి లకు కూడా ప్రత్యేకంగా తమ వాహనాలను నిలుపుకునేందుకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని ఈవో తెలిపారు. అలాగే వీటితోపాటు పురావస్తు శాఖ స్థల ప్రదర్శనశాల నవగ్రహ ఆలయాలు వెళ్లే మార్గానికి భక్తులు సందర్శకులకు సౌకర్యంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే భక్తులు తమ వాహనాలను వారి వారికి కేటాయించిన ప్రదేశాలలోనే వీఐపీలు సామాన్య మానవులు తమ వాహనాలను నిలుపుదల చేసుకొని ఆలయ సిబ్బందికి సహకరించాలని ఆలయ ఈవో ప్రజలను కోరారు.

## నూతన ఎస్సైకు సన్మానం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సి. హెచ్. శ్రీకాంత్ ను బహుజన సేన గద్వాల జిల్లా అధ్యక్షుడు దానయ్య, దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ కలిసి పూల బొకే, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల, గ్రామాల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదార్లకు సమన్యాయం అందించాలని కోరారు. ఎస్సై సానుకూలంగా స్పందిస్తూ.. భారత రాజ్యాంగం ప్రకారం నాకు ఇచ్చినటువంటి బాధ్యతలను బట్టి సాధ్యమైనంత వరకు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సానుకూలంగా ఉండి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఆత్మకూర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి : ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్ రెడ్డి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని నది అగ్రహారం పీజీ సెంటర్ లో ప్రిన్సిపాల్ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం, నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యమై ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, మహమ్మద్ రఫీ, విద్యార్థులు, అధ్యాపకేతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ 317 బాధితులకు న్యాయం చేయాలి

### - తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణా రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శేరి కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ అభియాన్ లో భాగంగా మండలం పరిధిలోని కంసాన్ పల్లి,వత్తు గుండ్ల,క్యాతన్ పల్లి,నర్సాపూర్,మొఘల్ మడ్క, విఠలాపూర్ , కానుకుర్తి పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారు మాట్లాడుతూ గత జూలై నాటికే ప్రకటించాల్సిన పిఆర్సి ఇప్పటివరకు దాని ఊసేలేదని అన్నారు. ఎస్జీటి ఉపాధ్యాయులను రిలీవ్ చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో హెల్పర్ టీచర్లను నియమించాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఈ పిఆర్సి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు నర్సప్ప .జిల్లా బాధ్యులు తిరుపతయ్య, కనకప్ప, అమరేష్ ,బసిరెడ్డి .మండల బాధ్యులు భీమప్ప, నరేష్‌లు పాల్గొన్నారు.

## భారత్ మాల కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలి

### - జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఐజ మత్స్యకార సంఘం



**ఐజ.మేజర్ న్యూస్ :** మండలం బింగు దొడ్డి చెరువు నుండి సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలని ఐజ మండల కేంద్రానికి చెందిన మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి ఆర్డీఎస్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు తానగల సీతారామ రెడ్డి ఐజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దరిశెల్లి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఇలాంటి అనుమతులు పొందకుండా బింగి దొడ్డి చెరువు నుండి పై ఒండ్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరము త్రవ్వి సిక్స్ లైన్ కు తరలిస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు మా నుండి పొందలేదని అధికారులు చెప్పారన్నారు. 1984 నుండి ఈ చెరువులో ఐజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుంబాలను నడుపుకునేవారు.ఇవాళ సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటది కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పన్నారని భారత్ మాల కాంట్రాక్టర్లపై విరుచుకుపడ్డారు.వీళ్ళ లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించరని అదేవిధంగా వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలోనూ తక్కువ పరిమిషన్ తీసుకొని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి ,ఐజ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మత్స్యకార సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాల జీవిత భీమా పథకాలు సద్వినియోగం చేసుకోండి

### - తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్. సైదా నాయక్



**అలంపూర్ మేజర్ న్యూస్:** తపాల శాఖ ద్వారా అందించే వివిధ రకాల పొదుపు ఇన్సూరెన్స్‌లను గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ సహాయ పరిరక్షణ ఎల్ సైదా నాయక్ అన్నారు. సోమవారం రోజు అలంపూర్ మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన తపాల శాఖల పథకాలపై పర్యవేక్షకులు ప్రజలకు వల సూచనలు సలహాలను అందజేశారు. బుక్కాపురం గ్రామంలోని స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతనలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం యందు ఏర్పాటుచేసిన సమావేశంలో, ఈ సందర్భంగా తబల శాఖ సహాయ పర్యవేక్షకులు మాట్లాడుతూ, మహిళలకు చిన్న పిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు తపాల శాఖ అందించబడే పొదుపు పథకాలు ఎస్బి ,ఆర్ డి ,సుకన్య ,పి పి ఎఫ్,ఎంఐఎస్,టిడి, పొదుపు ఖాతాలు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలు ఐపిపిబి బ్యాంకింగ్ ,ప్రమాద బీమా పాలసీల ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్ తెలిపారు పోస్టల్ పథకాలు గ్రామ అభివృద్ధికి చెంతగానో ఉపయోగపడతాయని అన్నారు గ్రామ ప్రజలందరూ తపాలా సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అలంపూర్ సబ్ పోస్ట్ మాస్టర్ రవిచంద్ర, సుధాకర్ బుక్కాపురం మాజీ సర్పంచ్ మద్దిలేటి ,ట్యూర్ మాజీ సర్పంచ్ అయ్య స్వామి, బుక్కాపురం రైతు సంఘం అధ్యక్షులు మద్దిలేటి, ప్రభాకర్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి అలంపూర్ సబ్ పోస్ట్ ఆఫీస్ బిపిఎం, ఏ బి పి ఎం లు తపాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హాస్టల్లో తొలగించిన వర్కర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి మరియు %ఇజూ%.గోవిందు రాజులు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్లో వర్కర్స్ ను తొలగించడం సరైనది కాదని తెలిపారు. పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్లో టెండర్ల ద్వారా వేస్తున్న కాంట్రాక్టర్లు నాసిరకం కూరగాయలు,పండ్లు, గుడ్లు, చికెన్. పాలు .బియ్యం నాణ్యతగా లేవని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్య తీసుకోకుండా వర్కర్లపై తీసుకోవడం సరైనది కాదని అన్నారు. వర్కర్స్ బడుగు బలహీన వారు అయినందుకే తొలగించడం జరిగిందని ఇది ఎంతవరకు సమంజసం అని ఆర్ శ్రీనివాస్ అన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతలేని వస్తువులు వేసి కారణం వర్కర్లని తొలగించడం సరైనది కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్కర్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా మొత్తం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న, ఇంద్ర కృష్ణవేణి, రాణి, రాధమ్మ, అలివేల, గౌరమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘరెడ్డి సహకారంతో చేన్నారం చెరువుకు వచ్చే నీటి కాలువ మరమ్మతు





**రేవల్లి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి లిఫ్ట్ ఇరేగేషన్ ప్రాజెక్టు లో ఉన్న గుడిపల్లి రిజర్వాయర్ ప్రధాన కాలువ నుంచి వేళ్ళు డి 8 కాలువ యొక్క మైనర్ 8 కాలువ నుండి చెన్నారం గ్రామంలో ఉన్న బీరమోని చెరువుకు నీళ్లు రావడం జరుగుతుంది. కానీ ఈ వర్షాకాలం లో కాలువలు తెరచి చాలా రోజులు అయినా ఇప్పటికి బీరమోని చెరువుకు రావలిసిన మైనర్ 8 కాలువలో పైపులలో రాళ్లు పడినందున నీళ్లు రావడం లేదు, సగం వర్షాకాలం ముగిసిన చెరువులో నీరు చేరాక పోవడం తో అటు రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం తెలిసిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కోడిగంటి రాంచందర్ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి తో రైతుల నీటి సమస్య పరిష్కారం గురించి మాట్లాడం జరిగింది. తక్షణమే స్పందించి న అయన తన వంతు రైతులకు సహాయ సహకారం అందజేశారు. దానితో సోమవారం చెన్నారం గ్రామ రైతుల తో కలసి మైనర్ 8 కాలువలో ఉన్న పైపులలో రాళ్లు ఉంటే తీయడం జరిగింది. కొత్తగా రెండు పైపులు మళ్ళీ వేయడం తో కాలువలో నీరు రావడం జరిగింది. ఆ నీళ్లు ముందుగా ఎదుట్ల గ్రామానికి చేందిన అమ్మ చెరువు కు పరుగులు పెట్టాయి. అటు నుంచి అమ్మ చెరువు నిండిన వెంటనే ఆ నీళ్లు బీరమోని చెరువులోకి రావడం జరుగుతుంది. రెండు రోజుల్లో చెరువు లోకి నీరు వస్తున్న విషయం తెలిసిన రైతులు సంతోషం వ్యక్తంచేశారు. తమ బాధను గుర్తించి సహాయం చేసిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి, సత్యశిల రెడ్డి,యం. పర్వతాలు, లకు రైతులు అభినందనలు తెలియజేశారు.ఈ కాలువ మరమ్మతు కార్యక్రమంలో కోడిగంటి రాంచందర్, జంగం రాములు, బందెలా రవీందర్ రెడ్డి,,తెలుగు రాములు,ఒడ్ల రవి, అద్దం రాములు, కుమ్మరి నాగన్నా, రాములు, నాగమల్లయ్య,బాలకృష్ణ,మాల దశరథం, నాగయ్య పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
13 ఆగస్టు 2024

## మాదకద్రవ్య రహిత భారత్ ప్రచారం నిర్వహించిన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మాదకద్రవ్య రహిత భారత్ ప్రచారంలో భాగంగా బాబు జగ్జీవన్‌రామ్ కాలేజ్, బాయ్స్ గురుకుల పాఠశాల, దాయనంద విద్యా మందిర్, వైదిక పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియన్ ప్రతిజ్ఞ చేస్తు తెలంగాణ రాష్ట్రం, నారాయణ పేట జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చుడానికి మా శక్తి మేరకు కృషి చేస్తాం అని ప్రతిజ్ఞ చేయడాం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ నరసింహా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## ఇంటింటి పై జాతీయ జెండాను ఎగురవేయాలి

### - బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఘర్ ఘర్ కి తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందు కు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ పార్టీ పిలుపుమేరకు మంగళవారం అచ్చంపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయతను ఉట్టిపడే విధంగా ప్రతి ఒక్కరు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకులు ఇందిరా, కమల, చంద్రకళ, మహేశ్వరి, బీజేపీ నాయకులు రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆజాదిక అమృత్ మహెూత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని సోమవారం కల్వకుర్తి పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ%శీ%లోని తిలక్ నగర్ కాలనిలో ఉన్న బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని నాయకులు శుభ్రం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జిల్లా కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో బాలగంగాధర్ తిలక్ పాత్ర కీలకమన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ బీజేపీ అద్యక్షులు బోడ నరసింహ, బీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర రవి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్, బిజెపి నాయకులు, బృంగి వివేకానంద, నరేష్ గౌడ్, గంగాధర్, నరేష్ చారి, సాయి, తిలక్ నగర్ కాలనీ యూత్ ఆధ్యక్షుడు అరవింద్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మి నరసింహ, శ్రీనివాసులు, శివరామకృష్ణ, బాలరాజు తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని చిట్లం కుంట గ్రామంలో సోమవారం నాడు జేఎస్టీయూ హెచ్, ఆవేర్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవేర్ సంస్థ మాధవంజి హాజరైనారు, జేఎస్టీయూ విద్యార్థి సంఘం కన్వీనర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపించేశారు, అదేవిధంగా ఇప్పలపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, తాసిల్దార్ రామకోటి, ఎంపీడీవో బాలచంద్ర సుజన్, ఎంపీ ఓ వెంకటయ్య, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ వెంకటయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల బృందం, మహిళలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి వద్దు , పై వంతెన ఏర్పాటు చేసేలా కృషి చేయండి

### - రంగారెడ్డి గూడ వద్ద ఎంపీ అరుణకు ఆయా గ్రామస్తుల వినతి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్దని పై వంతెనని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి గూడా రైల్వే క్రాసింగ్ వద్ద ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ అరుణమ్మ కు వినతిపత్రం అందజేశారు. రైల్వే గేటు దగ్గర ప్రస్తుతం సర్వే చేసి అండర్ బ్రిడ్జి వెయ్యాలని, రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.., అందుకు పనులు కూడా మొదలు పెడుతున్నారని అయితే ఆ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి వేయకుండా... పై వంతెనను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీ డీకే అరుణమ్మకు పలువురు బిజెపి నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు. అండర్ బ్రిడ్జి వేయడం ద్వారా వర్షం పడితే నీరు వెళ్లకుండా అక్కడే నిలిచిపోయి వాహనాలు రాకపోకలు నిలిచిపోతాయని... అండర్ బ్రిడ్జి వేయడం ద్వారా అభివృద్ధి కూడా జరగదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీ అరుణమ్మకు వినతిపత్రం అందజేసిన వారిలో రాజాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కావలి రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఏబీవీపీ నాయకులు బాలరాజ్, కాటేపాక మోహన్ కుమార్, మహేష్, విజయ్, జవాజి, శ్రీశైలం, బాగా మల్లేష్, భైరమోని శ్రీను, అనిల్, బాలు, శ్రీనివాసులు, యాదగిరి, చాపల రమేష్, మంగలి నరసింహులు, నిరంజన్, రాజు, నర్సింగ్, భద్ర నాయక్, హీరియా నాయక్, శివ, కల్లేపల్లి, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, పలుగు తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలను అరికట్టాలని కలెక్టర్‌కు వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అక్రమాలు, అవినీతిని గుర్తించి అరికట్టాలని సోమవారం అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు కట్టిన పన్నులు జనరల్ ఫండ్ గా జమ చేస్తారు కానీ అలాంటి జనరల్ ఫండ్ త్రాగునీటి అవసరాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి కానీ వనపర్తి మున్సిపాలిలో జనరల్ ఫండ్ దారి మల్లుతుందని, మిషన్ భగీరథ నీరు సరఫరా చేసే ఆర్ డబ్ల్యూఎస్ లో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం, ప్రజా ప్రతినిధులు, కమీషనర్ ఇళ్లల్లో మున్సిపల్ సిబ్బందిని వాడుకోవడం చట్టవిరుద్ధమని, ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధించిన ఇద్దరికీ 10 లక్షలు మున్సిపాలిటీ నుండి కేటాయించడం చట్ట ప్రకారం సరైనదా అని ఆయన ప్రశ్నించారు. రామనుపాడు నుండి ప్రతిరోజూ నీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షలు బిల్లులు చేసుకోవడం, లీకేజీల పేరుతో 15 ఫైనాన్స్ నుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి సామాను తెప్పించి అవి ఉండగానే మళ్లీ చీటీల పేరుతో పలు షాపుల్లో సామాను తెప్పించుకున్నట్లు బిల్లులు చేసుకోవడం, ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్ల పేరుతో మోటర్ల పేరుతో లక్షల బిల్లులు చేసుకోవడం, ఆర్ డబ్ల్యూఎస్‌వారు మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నా మున్సిపాలిటీ నుండి అధిక మొత్తంలో బిల్లులు పెట్టడం వెనక అవినీతి ఉందని వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ యాదవ్, బీ.జే.వై.ఎం టౌన్ ప్రెసిడెంట్ రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బోడ్డుపల్లి సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న వేధింపులు, మహిళా చట్టాల పైన, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, బాలికల రక్షణకై షీ టీం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని విద్యార్థులను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, అరెస్మెంట్ చేసిన లైంగికంగా వేధించిన వెంటనే షీ టీం పోలీసులకు సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిలపై చర్యలు తీసుకుని కౌన్సిలింగ్ ఇవ్వడం లేదా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటు కోసం అవగాహనా సాధస్సు : విరాళాలు సేకరణ చేసిన గ్రామస్తులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** గ్రామ గ్రామాన సి సి కెమెరా ల ఏర్పాటు యొక్క ఆవశ్యకత గురించి పోలీస్ ఎస్ ఐ రాము సోమవారం నాగపూర్ గ్రామంలో ప్రజలకు అవగాహనా సాధస్సు నిర్వహించరు, ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గ్రామాల్లో దొంగ తనలు పెరిగినవి .కొంత మంది చెడు మార్గంలో వెళుతు అసంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు. అందుకు రక్షణ చర్యలో బాగాంగా గ్రామంలో ఉన్న ప్రధాన కూడలి వద్ద, ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో సి సి కెమెరా లు ఏర్పాటు చేయాడం వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుంది. గ్రామంలో కొన్ని భద్రత చర్యలు తీసుకోవడానికి తొందరగా వీలు ఉంటుంది, ఏమైనా అసంఘిక సంఘటనలు, దొంగతనాలు, హత్యలు, జరిగినపుడు, ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామానికి వచ్చిన,అనుమానాధస్పదంగా ఎవరన్నా గ్రామంలో తిరిగిన వారిని గుర్తించడానికి విలవుతుంది అని వివరించారు .ఈ సి సి కెమెరా ఏర్పాట్ల కోసం కొంత డబ్బులు అవసరం అవుతాయాని ఎస్ ఐ రాము చెప్పారు.ఎస్ ఐ రాము పిలుపు మేరకు డబ్బుల కోసం గ్రామ నాయకులు, నాగపూర్ గ్రామస్థులు, దాతలు ముంధుకు వచ్చి తమ వంతు విరాళంగా లక్ష రూపాయల వరకు సేకరించి ఎస్ ఐ రాము ఇవ్వడం జరిగింది. ప్రజల స్పందన చూసి ఎస్ ఐ వారికి ధన్యవాదలు తెలిపి,మిగత డబ్బులు సేకరించి వీలైనంత త్వరగా గ్రామంలో సి సి కెమెరా ఏర్పాటు చేస్తామని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ వెంట ఉమ్మడి మండలం సింగల్ విండో చైర్మన్ రఘుయాదవ్, గ్రామ నాయకులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల సంస్కరణ సభ విజయవంతం చేయాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లె పోగు లక్ష్మణ్ మాదిగ



**అలంపూర్ మేజర్ న్యూస్:** మాదిగ అమరవీరుల సంస్కరణ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెపూలు లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదివ్య ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబోయే సభకు మాదిగలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతోమంది అమరులైనారని వారి యొక్క త్యాగాల ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిదర్శనమని అన్నారు. 30 సంవత్సరాలు నిరంతరం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా తమ ప్రాణాలను లెక్కచేయకుండా వర్గీకరణ అంతిమ లక్ష్యంగా పోరాడిన దామోదర్ మాదిగ, సురేంద్ర మాదిగ, మహేష్ మాదిగ, భారతి మాదిగ ,బాకీ యాదయ్య మాదిగ, వీరి త్యాగాలను స్మరించుకుంటూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపుమేరకు జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగల అమరవీరుల సంస్కరణ సభను విజయవంతం చేయాలని కోరారు.

## తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - వనపర్తి డివిజన్ పర్యవేక్షకులు భూమన్న



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని తపాలా వనపర్తి డివిజన్ పర్యవేక్షకులు భూమన్న అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని తపాలా కార్యాలయం ఆవరణలో జిల్లా అధికారి సృజన్ నాయక్ అధ్యక్షతన గ్రామీణ తపాలా ఉద్యోగుల నాగర్ కర్నూల్ జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా పర్యవేక్షకులు భూమన్న మాట్లాడుతూ, తపాలా పథకాలు విస్తరించడం తోనే తపాలా శాఖ భవిష్యత్ ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక తపాలా పథకం అందించాలన్నారు. కేవలం తక్కువ ప్రీమియం తోనే పదిలక్షల రూపాయల ప్రమాద భీమా అందిస్తున్నమన్నారు. తపాలా శాఖ జీవిత భీమా, ప్రమాద భీమా లపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి చేయించాలన్నారు. తపాలా ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆసరా పింఛన్లు, ఉపాధి చెల్లింపులు చేస్తున్నామన్నారు. తపాలా పథకాలు అందరికి అందేలా గ్రామీణ తపాలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో తపాలా బ్యాంకు మేనేజరు ప్రసాద్, మహ్మద్ ఖాన్, జగన్ గౌడ్, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసిన బీజేపీ నాయకులు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపు మేరకు 75 ఏళ్ల ఆజాదిక అమృత్ మహోత్సవాల సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల విగ్రహాలు స్మారక చిహ్నాల దగ్గర శుద్ధి చేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి కూడా జాతీయ పతాకాన్ని తమ తమ ఇల్లు కార్యాలయాలు ,వాహనాలపై తప్పకుండా జాతీయ జెండా ఎగురవేయాలని తద్వారా జాతి సమైక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు, సీనియర్ నాయకులు దేశినేని భాస్కరరావు, క్యాదగిరి ప్రదీప్ కుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు జంగిడి యాదగిరి, చెంబుల రమేష్, గుట్టకాడి ఆంజనేయులు, పెద్ద ముక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం - జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం జడ్చర్ల మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఆందోళన 8వ రోజుకు చేరుకుంది. దశలవారి పోరాటంలో భాగంగా సోమవారం కావేరమ్మ పేట మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. బొడ్డెమ్మలు వేస్తూ నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు సుంకసారి కేశవులు, బిల్ కలెక్టర్లు చిన్ని కృష్ణ, రాజశేఖర్, తిరుపతయ్య మాట్లాడుతూ గత ఏడు రోజులుగా జడ్చర్ల శానిటేషన్ విభాగం కార్మికులు దశలవారి పోరాటాలు చేస్తున్నప్పటికీ అధికారులు, పాలకవర్గం స్పందించడం లేదని అన్నారు. దళిత మహిళలను, కార్మికులను, అవమానపరుస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.మహేష్, ఉపాధ్యక్షులు దేవమ్మ, ఎస్. నరసింహులు, కే కృష్ణ, కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, రమేష్, ఎస్. యాదయ్య, అనురాధ సత్యమ్మ ,శ్యామల, శివమ్మ, ఆటో డ్రైవర్లు,పాండు, శ్రీను, గణేష్, శివ, శ్రీశైలం, శానిటేషన్ విభాగం కార్మికులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తికి ఎమ్మెల్యే రాక

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశి పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డిలు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను నిరసిస్తూ అమ్రాబాద్‌లో బంద్





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ వివేకానంద యూత్ మరియు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన అరాచకాలను నిరసిస్తూ హిందూ సంఘాలు బందుకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపార సముదాయాలు మరియు విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చాయి అలాగే మండల కేంద్రంలో ఉన్న హిందూ బంధువులు మరియు యువకులు గ్రామ పెద్దలు మహిళలు అన్ని రాజకీయ పార్టీల వారు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ అమరేశ్వర దేవస్థానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకున్న తర్వాత అక్కడ మానవహారంగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ బంగ్లాదేశ్లో జరిగిన హింసలో చంపబడిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఒక రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరం మా కళ్ళతో చూడడానికి చాలా ఇబ్బందిగా ఉంది అక్కడ ఉన్న హిందువుల పరిస్థితి ఏ రకంగా ఉందని దిగ్భ్రాంతిని వ్యక్తపరుస్తూ ఈ విషయంపై వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఐక్యరాజ్యసమితితో చర్చలు జరిపి అక్కడ ఉన్నటువంటి హిందువులని కాపాడాలని డిమాండ్ చేశారు వివేకానంద యూత్ అధ్యక్షులు పరమేష్ విశ్వహిందూ పరిషత్ కోశాధికారి గోలి శ్రీకాంత్ మరియు హిందూ సంఘాల నాయకులు నోముల రాజారాం గౌడ్ డాక్టర్ వెంకటయ్య తాళం మల్లేష్ తిప్పర్తి శ్రీనివాసులు మాల శంకరయ్య నీల కొండయ్య పోలా సత్యం వడుగుల శ్రీనివాసులు గగోలి వెంకటయ్య ఎర్ర గిన్నెల వెంకటాచారి సురకారపు శ్రీను గోలి రాజు నోముల జగన్ నోముల శంకర్ గౌడ్ వెలిజాల కృష్ణయ్య మొగిలి మాడెల్ మోహనా చారి నోముల జగన్ గౌడ్ వెలిజాల శ్రీను ముద్దునూరు శివ అంజి భాగ్యలక్ష్మి ఆగేపల్లి ప్రణీత గంగిశెట్టి పూర్ణ శ్రీ మిర్యాల గీత మిగతా హిందూ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం - ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యమని ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్ పేర్కొన్నారు. సోమవారం వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో భాగంగా బీజేపీ నాయకులు మహనీయులు డా.బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు, మాజీ బార్ కౌన్సిల్ చైర్మన్ మున్నూరు రవీందర్ మాట్లాడుతూ వందలాది సంవత్సరాలు బ్రిటిష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్షలాది మంది స్వాతంత్ర సమరయోధుల అమరవీరుల బలిదానాల ఫలితంగా ఈరోజు దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని ,నాటి బ్రిటిష్ హయంలో వందేమాతరం ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ జెండా చేతబడితే కారాగారాల్లో వేసి చిత్రహింసలు గురి చేసే వారని ,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావమే కారణమైందని, అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతి ఒక్కరు కూడా తమ ఇళ్ల పైన కార్యాలయాల పైన వాహనాల పైన ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు ,మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ , పోతు శ్రీనివాసులు, నాయకులు చిన్నయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ నాయక్, వాకిటి నిలేందర్, జైపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గుట్ట గాడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రానికి సమీపంలో గల చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రంగా వెలిసినటువంటి శ్రీ శ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి నారాయణపేట శాసన సభ్యురాలు అయినటువంటి డా. చిట్టెం పర్ణిక రెడ్డి ని సోమవారం రోజు ఉదయం వారి కార్యాలయం నందు కలిసి ఆహ్వానం తెలియజేశారు. అదేవిధంగా శాసన సభ్యురాలు లక్ష్మమ్మ జాతర అక్కడ జరగబోయే కార్యక్రమాల గురించి అడగగా రావి చెట్టులో వెలిసినటువంటి శ్రీ లక్ష్మమ్మ మాత ను కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సమీపంలో వివిధ గ్రామాల నుండి ఈ శ్రావణ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు, అదేవిధంగా ప్రతి సంవత్సరము రెండవ శుక్రవారం సామూహిక మహిళలచే వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలు, ఆఖరి శుక్రవారం రోజు అమ్మవారి జాతర మహోత్సవం నిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు వివరించడం జరిగింది. ఈనెల 30న శుక్రవారం జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలియజేయడం జరిగింది జాతర మహోత్సవ పత్రికను గౌరవ ఎమ్మెల్యేకి అందజేయడంతో పాటు ఏక్లాస్ పూర్ కి వెళ్లే మెయిన్ రోడ్ నుండి అమ్మవారి దేవాలయం వరకు బిటి రోడ్డును వేయించాలని ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలియజేయగా వాటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేను నా మొక్కుబడిగా అమ్మవారి దేవాలయం కు వీటి రోడ్డును వేయిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు వివరించడం జరిగింది అందుకుగాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే జాతర మహోత్సవానికి తప్పనిసరిగా వస్తానని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి, లప్ప అశోక్, ఆర్ భాస్కర్ రెడ్డి, పిల్లి నరసింహులు, చంద్రశేఖర్ గౌడ్, మాజి ఎంపీటీసీ సభ్యులు బి రామ్ రెడ్డి, కాశతారక్, బైండ్ల అశోక్, జొన్నల సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ పూర్తి చేయాలి-డీఈఓ రవీందర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ వారి కార్యాలయంలో సోమవారం మహబూబ్నగర్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మండల నోడల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ఈరోజులోగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంబంధించిన వర్క్ అడ్జస్ట్మెంట్ పూర్తి చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ నిర్వహించవలనని అందులో కచ్చితంగా మునిగి, నిమ్మ కరివేపాకు చెట్లను మరియు ఔషధ మొక్కలను పెంచాలని వనమహోత్సవం ద్వారా ఆయా పాఠశాలలకు ఇచ్చిన టార్గెట్స్ ను పూర్తి చేయవలెనని సూచించారు. నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయవలెనని తెలిపారు. మధ్యాహ్నం భోజనం బిల్లులను వెంటనే సబ్మిట్ చేయవలెనని తెలిపారు. ముఖ హాజరు ను విద్యార్థులందరికీ ప్రతిరోజు తీసుకొవాలని తెలిపారు. ఇన్స్పైర్ కోసం ప్రతి ఉన్నత పాఠశాల నుండి 5 ఐదు ప్రాజెక్టులను ప్రాథమికోన్నత పాఠశాలలు కనీసం మూడు ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. ఆదర్శ పాఠశాలల పురోగతిని సమీక్షించి పూర్తి అయిన పనులను ఎం బుక్ ద్వారా రికార్డు చేయాలన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రతి మండలం నుండి మూడు ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిపాదనలను పంపి, సమగ్ర శిక్ష, రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందిస్తున్న ఉచిత పుస్తకాలు యూనిఫామ్ సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నత పాఠశాలలో ఎల్ఐపి ల ఈ విద్యా సంవత్సరంలో కూడా నిర్వహించవలనని, అధికారులు వారానికి కనీసం రెండు రోజులు మానిటరింగ్ చేసి పాఠశాలలలో బోధనా అభ్యసన కృత్యాలు సక్రమం గా జరిగేలా చేయవలెనని తెలిపినారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష సీఎమ్ఓ డాక్టర్ బాలు యాదవ్ బైకాని, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ,ఎఫ్ ఏ ఓ యాదగిరి, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు అన్ని మండలాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్ని సహకార సంఘాల బలోపేతానికి చర్యలు - రాష్ట్ర హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలో ఉన్ని పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని ఉన్ని పరిశ్రమిక సహకార సంగంలో గల కొన్ని మగ్గాలను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ఉన్ని తయారు చేశాక వాటి అమ్మకాలు ఎక్కడ జరుపుతారని కార్మికులను అడిగారు. సరైన గిట్టుబాటు ధర లేదని కార్మికులు అధికారికి తెలిపారు. గతంలో పాత సొసైటీలకు ఉన్న అప్పులను తహసీల్దారు, ఏడీ ఆధ్వర్యంలో వసూలు చేయాలని ఆదేశించారు. కార్మికులకు పావలా వడ్డీకి రుణాలు అందించాలని ఆదేశించారు. కార్మికులకు భూమి ఉంటే షెడ్డు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని ఏడిని ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఉన్ని మగ్గాలు అవసరం ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. త్వరలో కార్మికులకు అవసరమయ్యే శిక్షణ ఇప్పిస్తామని ఆమె తెలిపారు. పోతిరెడ్డిపల్లి లో నాలుగు హకీంపేటలో ఐదు మగ్గాలు ఉన్నాయని కార్మికులు అధికారికి తెలిపారు. ప్రతినెల ఎంత ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను అడిగారు. వుల్ మగ్గలు కావాలి అన్న కార్మికులు.కార్మికులకు సహాయం అందిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, మున్సిపల్ కమిషనర్ శశిధర్,తహసీల్దార్ బక్క శ్రీనివాస్ ఎంపీడీవో శ్రీధర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ పంచాయతీకి చెందిన ఎడ్ల వెంకటయ్య అనారోగ్యం తో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3వేల రూపాయల ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తెలిపారు, ఉప్పల చాటబల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల మాజీ కో– ఆప్షన్స్ సభ్యులు రుక్మొద్దీన్, వెంకట రత్నం, పరుషారాములు, తిరుపతయ్య, కృష్ణ అర్జున్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : శ్రేష్ఠ ఫౌండేషన్ చైర్మన్. రవీందర్ రెడ్డి



**వెల్దండ మేజర్ న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలని శ్రేష్ఠ ఫౌండేషన్ చైర్మన్ శ్యాపూరి సుష్మా రవీందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలో ని రాచూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రేష్ఠ ఫౌండే షన్ ఆధ్వర్యంలో షూలను అందజేశారు.ఈ సందర్భంగా సుష్మా రవీందర్ రెడ్డి మాట్లాడా రు.శ్రేష్ఠ ఫౌండేషన్ ద్వారావిస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సుష్మా రవీందర్ రెడ్డి దంపతులను ఉపాధ్యాయులు శాలువా లతో ఘనంగా సన్మానించారు. సింగల్ విండో డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి హనుమంత్ రెడ్డి వెంకటయ్య జంగయ్య తాజుద్దీన్ ప్రవీణ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఉపాధ్యా యులు జంగ య్య కిష్టారెడ్డి రామ కిషన్ రావు .ముర ళీధర్ సురేష్ జైపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మదనాపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని కొన్నూరు తండా గ్రామపంచాయతీలో తారక్ నాయక్ ప్రమాద వశాత్తు మృతి చెందాడు. తెలుసుకున్న తండావాసులు మృతుని కుటుంబానికి రూ. 20,154 ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో పాండు నాయక్, రామచంద్రనాయక్, నారాయణ, రవి నాయక్, శీను నాయక్ ఉన్నారు.

## ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ ధ్యేయంగా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ట్రాఫిక్ పోలీసు సిబంది సంక్షేమంకోసం వారికి హెల్మెట్, చలువ కళ్లద్దాలు, షూస్, ట్రాఫిక్ రిఫ్లెక్షన్ జాకెట్స్, ట్రాఫిక్ బ్యటన్ లైట్, బాడీ కెమెరా, ట్రాఫిక్ కోన్స్ మొదలగు ట్రాఫిక్ ఎక్విప్మెంట్ పోలీసులకు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, ఆకతాయిలపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా పరిధిలో సెప్టెంబర్ 1 నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేయడం జరుగుతుందని జిల్లా పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు, వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అలాగే పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి (డిఎఆర్) రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ నరసింహ, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ



**అచ్చంపేట మేజర్న్యూస్:** బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు చేస్తున్నటువంటి వారిని వెంటనే పట్టుకొని పిట్టల్ని కాల్చినట్టుగా కాల్చిపడేయాలని అచ్చంపేట ఐఎన్టియూసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడులు సోషల్ మీడియాలో చూస్తుంటే కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చేతులెత్తి దండం పెట్టి తెలియపరుస్తున్నామన్నారు. ఐక్యరాజ్య సమితికి దృష్టికి తెచ్చి బంగ్లాదేశ్ లో ఉన్న ప్రభుత్వానికి కఠినమైన ఆదేశాలు జారీ చేసి బంగ్లాదేశ్ పై కఠిన చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు. చేష్టలు దాటులకు పాల్పడ్డ వారిని గుర్తించి నడిరోడ్డు మీద నిలబెట్టి కాల్చిపడేయాలని డిమాండ్ చేశారు ఎందుకంటే సోషల్ మీడియాలో చూస్తూ ఉంటే చాలా బాధగా ఉందన్నారు.ఇది ప్రభుత్వాల వల్లనే సాధ్యమవుతుందని, కాబట్టి ప్రభుత్వాలు కచ్చితంగా కఠినమైనటువంటి నిర్ణయాలు తీసుకొని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అండగా నిలిచి అక్కడున్న హిందువులను కాపాడవలసినటు వంటి బాధ్యత మన భారతదేశం పైన ఉందని, కాబట్టి ఖచ్చితంగా కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని నరేంద్ర మోడీకి విన్నవించుకుంటున్నామన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న సినీ నిర్మాత హరీష్ శంకర్ ,యాంకర్ సుమ





**అలంపూర్ మేజర్ న్యూస్:** శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం రోజు ప్రముఖ సినీ నిర్మాత హరీష్ శంకర్, ప్రముఖ యాంకర్ సుమ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈ పురేంద్ర కుమార్ తో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు, జోగులాంబ దేవి ఆలయంలో, కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వీరికి వివరించారు. దక్షిణ కాశీలో ఉన్న తొమ్మిది నవబ్రహ్మ ఆలయాల గురించి నిర్మత హరి శంకర్ ఆలయ అధికారులను పూజారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పుణ్యక్షేత్రంలో ఒక మంచి సినిమాను తీయాలని ఆలయ అధికారులు సినీ నిర్మాత దృష్టికి తీసుకువెళ్లారు. 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా వీరాజల్లుతున్న జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి తొమ్మిది నవబ్రహ్మ ఆలయాలు కోటి ఒక్క లింగాలకు నిలయమైన పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎన్నో జన్మలలో చేసిన పుణ్యఫలం అని నిర్మాత హరీష్ శంకర్ అన్నారు. త్వరలోనే ఈ పుణ్యక్షేత్రంలో సినిమా షూటింగ్ తీయడానికి వస్తానని నిర్మాత తెలిపారు. అనంతరం ప్రముఖ యాంకర్ సుమ మాట్లాడుతూ ఇంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలమేనని, ఆమె తెలిపారు. ఆలయ ఈవో సురేందర్ కుమార్ సినీ నిర్మాత హరీష్ శంకర్ కు, ప్రముఖ యాంకర్ సుమకు శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాలు గడిచిన కోర్టుల చుట్టూ తెలంగాణ ఉద్యమకారులు



**వెల్దండ మేజర్ న్యూస్ :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేసిన నాటి విద్యార్థి నాయకులు తెలంగాణ ఏర్పాటు జరిగి దశాబ్దాలు గడచిన కోర్టు చుట్టూ తిరు గుతూనే ఉన్నారు.2009 వ సంవత్సరం సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని అప్పటి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సకలజనుల సమ్మెలో భాగంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబివిపి) నాయ కులు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిర సన కార్యక్రమాలు చేపట్టారు.ఉద్యమాన్ని అణచి వేయాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభు త్వం ఎన్నో కేసులను పెట్టినా. ఆ కేసులకు భయపడకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పనిచేసిన పసుపులేటి పరమేష్. నీలకంతం పాండు.కోరే రవి.సుద కృష్ణ.మల్లోజి ప్రేమ్ సాగర్.ఆంజనేయులు.లు నేటికీ కల్వకుర్తి కోర్టు చుట్టూ తిరుగు తూనే ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభు త్వం ఉద్యమ కారులపై సవతి తల్లి ప్రేమ చూపించిందని.ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తమపై ఉన్న తెలంగాణ ఉద్యమ కేసులను ఎత్తివేసి 6 గ్యారంటీ లలో భాగంగా 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి.ఇంటి నిర్మాణానికి 5 లక్ష్యలు ఇచ్చి.వారికి గౌరవ వేతనాలు ఇచ్చి ఆర్థి కంగా ఆదుకోవాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## క్రమశిక్షణతో విద్య..లక్ష్యం నెరవేరుతుంది : ఎస్సై ఆర్ శేఖర్



**చిన్న చింతకుంట, మేజర్, న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటారని స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు సురక్ష పోలీస్ కళాబృందం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కళాకారులు తమ పాట, మాటలతో విద్యార్థులకు వివరించారు.సైబర్ నేరాల వల్ల ఎవరైనా మోసపోతే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 నంబర్ కు అదేవిధంగా సంబంధిత పోలీస్ స్టేషన్కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.గంజాయి ,మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వాటి వల్ల తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోరాదని పోలీసులు తెలిపారు. మాయమాటలతో అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా పట్ల జాగ్రత్తగా ఉండాలని ,ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానిస్తే వెంటనే100 నెంబర్ కు కాల్ చేయాలని సీఐ అప్పయ్య ,పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని అటు తల్లిదండ్రులకు ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు డి రాములు, జగదీష్ ,వరప్రసాద్, కే శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్ఎం మాధవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకద్ర నూతన పశు వైద్యాధికారిగా డాక్టర్ రాంప్రసాద్



**దేవరకద్ర :** దేవరకద్ర మండల నూతన పశు వైద్యాధికారిగా డాక్టర్ రాంప్రసాద్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సమస్యలు ఏమైనా ఉన్న అందరికీ సహాయ సహకారాలు అందిస్తానాని వారు తెలిపారు.

## భక్తుల శ్రేయస్సు కోసమే..
## : బీఆర్ఎస్ నేత ముంతమల్లయ్యయాదవ్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల సమీపంలోని రంగయ్య గారి మైసమ్మ గుడి దగ్గర కొన్నినెలలుగా చేతిపంపు పాడైపోయి నిరూపయోగంగా ఉండడంతో ప్రతి ఆదివారం మొక్కులు తీర్చుకొనేందుకు వచ్చే భక్తులకు నీటి కష్టాలు తప్పడంలేదు. ఇబ్బందిని గమనించిన బీఆర్ఎస్ నేత మాజీ రైతు సమన్వసమితి మండల అధ్యక్షుడు ముంతమల్లయ్య యాదవ్ సోమవారం సొంత ఖర్చులతో చేతిపంపు మరమత్తు చేయించడం జరిగింది. భక్తుల ఇబ్బందిని గుర్తించి చేతిపంపు వినియోగంలోకి తేవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి: రమేష్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గ్రామంలో 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు కొత్త ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ తెలియ చేశారు. అదేవిధంగా ఓటరు కార్డు ఉన్న వారు మార్పు చేర్పులు చేసుకోవటానికి తెలంగాణ ఈసీ సవరణ అవకాశం కల్పించిందని మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా గ్రామ బూత్ ఆఫీసర్‌కి వయసు ధృవీకరణ ఫార్మ్ ను ఇచ్చి చేయించుకోగలరని తెలియ చేశారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వనపర్తి డిపో నుండి కోర్లకుంట వయా బొల్లారం మీదుగా కొల్లాపూర్ కు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కోర్లకుంట చౌరస్తా దగ్గర ధర్నా కార్యక్రమం ఉంటుందని సోమవారం ప్రజాతంత్ర యువజనసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు తెలిపారు. రెండేళ్లుగా బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆర్టీసీ అధికారులకు. మంత్రి జూపల్లికృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందన్నారు. ప్రజాసంఘాల నాయకులు. ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడులలో గుట్కాల పట్టివేత: -ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా ఏరియాలో యూసుఫ్ తాజ్ కి చెందిన ఐబి కిరాణా షాపులో అక్రమంగా గుట్కాలు నిల్వంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 17,000/- రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి యూసుఫ్ తాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గుట్కాలు నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ప్రజలకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## రాష్ట్రశాఖ బీసీకుల సంఘాల ఐక్యవేదిక కమిటీ ఎన్నిక



దేవరకద్ర మేజర్‌న్యూస్: రాష్ట్ర శాఖ కుల సంఘాల ఐక్యవేదిక మహబూబ్నగర్ జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు కాటన్ నరసింహ యాదవ్ ప్రకటించారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ అధ్యక్షునిగా రాచాలకు చెందిన పిల్లీ సూర్యనారాయణ, కౌకుంట్ల మండలానికి చెందిన గొల్ల ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మహమ్మద్ హుస్సేన్ పల్లి కి చెందిన కంబ్బ తిరుపతయ్య ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా మధుసూదన్ ముదిరాజ్ తిరుమలాపూర్, జిల్లా కోశాధికారిగా సూరే దామోదర్ యాదవ్ గద్దెగూడం గా నియమించారు.

## చిన్న రాజమూర్ కాంగ్రెస్ యూత్ నాయకున్ని పరమశించిన అరవిందు కుమార్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ గారికి అనారోగ్యం తో హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యాడని తెలుసుకొని వారిని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని అక్కడి డాక్టర్ లకు మెరుగైన వైద్యన్ని అందించమని కోరిన టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి.వారి వెంట. రాజమూర్ కాంగ్రెస్ యువ నాయకులు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి

### - సత్యమన్న అందరూ వాడు - మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** సత్యమన్న అందరూ వాడని ఆయన ఆశయ సాధన కృషి చేద్దామని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అనుచరులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 29 వ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వెనుక ఉన్న ఎర్ర సత్యం మెమోరియల్ పాఠశాలలో, బాబీ స్ట్రీట్ , జడ్చర్ల కావేరమ్మ పేట గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అందరి వాడని కులమతాలకు పార్టీలకు అతీతంగా సత్యమన్న వర్ధంతి సందర్భంగా పాల్గొన్న అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 29 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన నేత సత్యమన్న అని పేర్కొన్నారు. సత్యమన్న ఆశయ సాధనకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. స్థానిక పాఠశాలలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కరాటే శ్రీను, బాద్మి శివకుమార్, రేణుక, పిట్టల మురళి, తాహేర్, కోల కృష్ణ, చారి, బాలు, బుర్ల వెంకటయ్య, సుభాన్, అల్తాఫ్, కైలాష్, కొంగళి శ్రీకాంత్, బి కె ఆర్ పాల్గొన్నారు.















**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో పాలమూరు ముద్దుబిడ్డ పిలిస్తే పలికే నాయకుడు ఆపద ఉంటే మీకు నేనున్నా అని ప్రజల సమస్యలను తీర్చే ఆపద్బాంధవుడు స్వర్గీయ మరాఠీ సత్యనారాయణ (ఎర్ర సత్యం) మాజీ ఎమ్మెల్యే వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక బస్టాండ్ దగ్గర ఎర్ర సత్యం చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా . నీరటి. నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఎర్ర సత్యమన్న పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ పేదల పాలిట పెన్నిదై అందరూ అన్న అని పిలుచుకొనే అన్న ఎర్ర సత్యం అన్న అని కొనియాడారు ఆయన సేవలు చిరస్మరీయం అని తెలిపారు. ఈ కార్ర్యమంలో గౌని శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి, చందా చిన్న బాల్ నరసింహులు ఎఫ్ సి ఎస్ ఉపాధ్యక్షులు ధన్వాడ,మాజీ అధ్యక్షులు నీరటి రామచందర్ నీరటి నారాయణ, జట్రం లక్ష్మయ్య గౌడ్ నీరటి శివకుమార్, బాల్ చందర్, వడ్ల శాంతి కుమార్, బాలరాజ్, ఇప్పుడు పులి మామిడి రాములు హుషేనప్ప, టప్ప వెంకటేష్, నీరటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్ర సత్యం 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎర్ర సత్యం అమర ఐ అంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో సోమవారం తెలుగు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే ఎర్ర సత్యం 29వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బడుగు బలహీన వర్గాల ను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా న్యాయం చేయాలని సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చినటువంటి ఎర్ర సత్యం జిల్లాలోని అన్ని వర్గాలకు తన వంతుగా సహాయం సహకారం చేస్తూ వారు ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచాడు. 29వ వర్ధంతి సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్స్ వలి ఆచారి, బిజెపి నాయకులు అడ్వకేట్ జే. అశోక్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు సి. మధు కుమార్, శాంబశివుడు, ఎమ్ ఆర్ పి ఎస్. నాయకులు ఆంజనేయులు, అఖిల పక్షం నాయకులు, ముదిరాజు సంఘం నాయకులు ధరేన్న, బీసన్న,నల్లన్న,నెంబర్ రాముడు, గోవిందు, చంద్రశేఖర్, కుల సంఘం నాయకులు మరియు అఖిలపక్ష నాయకులు ఎర్ర సత్యం అభిమానులు పాల్గొన్నారు.

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో జడ్చర్ల దివంగత ఎమ్మెల్యే ఎర్ర సత్యం29 వ వర్ధంతి వేడుకలను కాకర్ల భీమయ్య, డిసిసిబి మాజీ అధ్యక్షులు చింత వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చౌక్ బజార్, సత్యనారాయణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి అధ్యక్షులు చింత వెంకటయ్య, కాకర్ల భీమయ్య లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలను అందించిన గొప్ప నాయకుడు ఎర్రసత్యం అని ఆయనఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సరాఫ్ నాగరాజు, కొనంగేరి హనుమంతు,ఓం ప్రకాష్ ముదిరాజ్, మత్స్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్,ఉట్కూర్ మాజీ సర్పంచ్ భాస్కర్, కెంచినారాయణ, వద్దినారాయణ, యాబన్న చౌదరి, మాజీ ఎంపిటిసి రామకృష్ణ, మన్నె రామకృష్ణ, మారుతి, వెంకట్రాములు,నక్క కృష్ణయ్య, రవి, మల్లు, నరసింహ, జనార్దన్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఎర్ర సత్యం ముదిరాజ్ మాజీ ఎమ్మెల్యే వర్ధంతి వేడుకలు మండల హెడ్ క్వార్టర్ లో ముదిరాజ్ బంధువులు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షులు కావాలి మొగులప్ప ముదిరాజ్ చంద్రకాంత్ ముదిరాజ్ జి సుభాష్ సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షుల ఎన్ వెంకట్ రాములు జనరల్ సెక్రెటరీ బి నర్సింహులు మండల కమిటీ ఉపాధ్యక్షులు ఎస్ మొగలప్ప ముదిరాజ్ మాజీ సర్పంచ్ బి నర్సింహులు ఆర్ .నర్సింహ రిపోర్టర్ మైపాల్ దామరగిద్ద గ్రామ అధ్యక్షులు వెంకటప్ప సిద్ధి లింగప్ప కావలి వెంకటేష్ చిలుక వెంకటేష్ నారాయణ బాపనపల్లి తదితరులు ముదిరాజ్ సంఘం పెద్దలు ఇట్టి పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎర్రసత్యం

### బీఆరెస్ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు

నవాబ్ పేట మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం అని బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు అన్నారు.సోమవారం జడ్చర్ల మాజీ శాసనసభ్యులు దివంగత స్వర్గీయ ఎర్ర సత్యం 29వ వర్ధంతి సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలోని ఎర్రసత్యం చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యమన్న ఎంఎల్ఏగా ఉన్నప్పుడు బలహీన వర్గాలకు మేలు కోసం అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేదల బతుకులలో వెలుగులు నింపారని ఎందరో పేదలకు ఇండ్లు కట్టించిన ఘనత ఆయనకే దక్కింది అని అన్నారు.ఇప్పటికీ వారి గుండెల్లో ఆరాధించే దేవునిగా పిలవబడుతున్నారని కొనియాడారు.బలహీన వర్గాల ప్రజల కోసం పెత్తందారీ వ్యవస్థపై పోరాడిన అమరుడైన వీరుడు సత్యమన్న సేవలు చిరస్మరణీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇందిరాదేవి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ కో అప్షన్ తహర్ ప్రతాప్ యన్మన గాండ్ల లక్ష్మయ్య గుండు చెన్నయ్య మెండే అంజయ్య యాదయ్య యాదవ్ బృంగి రవిందర్ పాండయ్య మల్లేష్ మాడెమోని రాజు రవి అంనేయులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ అయిజ పట్టణ కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయుడు అలంపూర్ నియోజకవర్గ సభ్యులు హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణి లక్ష్మి%ూ% షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని ప్రజల శ్రేయసే మా శ్రేయస్సుగా ప్రజలకు అందాల్సిన ఏ యొక్క నిధులనైనా విడుదల చేసి అభివృద్ధి మా లక్ష్యమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న,వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్లు సీఎం సురేష్,దేవరాజు, పూజారి వెంకటేష్, రాణెమ్మ, శశికళ, నాగమ్మ,. సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఐజ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్లు వార్డు మెంబర్స్ మొదలగు వివిధ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం బాధితుడు మోత్కుల వీరేందర్ నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, పుల్లన్న యాదవ్ , టైలర్ రవి, కురుమూర్తి, టీఎంఆర్ నాయకులు రాఘవేందర్, రామంజి, ఉషన్న , బోయ స్వామి, నీలం రవి, రాజశేఖర్, మేస్త్రి కృష్ణయ్య, జావేద్, దుబ్బ కృష్ణయ్య, సూర వెంకటస్వామి, చిన్న మన్నెం, హనుమంతు ,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## సద్భావన జ్యోతి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్‌న్యూస్:** రాజీవ్‌గాంధీ 80వజయంతి పురస్కరించుకొని తమిళనాడులో ప్రారంభమై సోమవారం కర్ణాటక సరిహద్దు కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామం 167 జాతీయ రహదారి కృష్ణ వంతెన నుంచి రాజీవ్ గాంధీ సద్భవన జ్యోతి యాత్రను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అంతకుముందు కర్ణాటక కాంగ్రెస్ నాయకులు దోరైస్వామి నుండి సద్భవన జ్యోతి ని ఎమ్మెల్యే అందుకొని అక్కడి నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు భారతదేశానికి ఐటి ,టెక్నాలజీని అందించిన మహానేత రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కంప్యూటర్ యుగం ఉన్నంతవరకు దేశంలో రాజీవ్ గాంధీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన చేసిన అభివృద్ధి, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యువజన అధ్యక్షులు పల్లె సురేష్, కృష్ణ మూర్తి,నారాయణ, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు రవీందర్, ఆనంద్ గౌడ్, శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డిపోలో నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ







**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ ప్రయాణం మరింత సురక్షితంగా ఉండాలని అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సోమవారం నూతన బస్సులను డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్రాబాద్ మండలం బి కే లక్ష్మాపూర్ గ్రామానికి ప్రతి రోజూ ఉదయం – సాయంత్రం బస్సును నడుపడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.ఆర్టీసీ ప్రయాణం సురక్షితం అనే విధంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు, నూతన బస్సులను కేటాయించడం జరిగిందన్నారు.

## కేజీబీవీ విద్యార్థినిల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

### - విద్యార్థులకు అందించే భోజనానం మెనూ ప్రకారం అందించాలి - డీఈఓ గోవిందరాజులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కేజీబీవీలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన వైద్య సేవలు స్థానిక మెడికల్ ఆఫీసర్‌ల ద్వారా ఇప్పించాలని నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజులు అన్నారు. సోమవారం డిఇఓ తన ఛాంబర్ లో కేజీబీవీల ప్రత్యేక అధికారులతో విద్యార్థుల ఆరోగ్యం, భోజనం, విద్య బోధన, ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా డిఇఓ మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాలలోని విద్యార్థినులకు ఆరోగ్య విషయంలో తక్షణ వైద్య సేవలు కల్పించాలని, వైరల్ జ్వరాలు సోకిన వారిని ప్రత్యేక గదులలో ఉంచి వైద్యం అందించాలని, నిత్యం ఏఎన్ఎంలు విద్యార్థుల ఆరోగ్యంపై పరిశీలనలు, వైద్య సేవలు నిర్వహించే విధంగా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు వేడి తాగునీరు, వేడి భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. 1) ఒకవేళ బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే ఆ బియ్యంతో ఎట్టి పరిస్థితులలోను వంట చేయకూడదు. 2) అట్టి బియ్యం చెరగడం ద్వారా కాని లేదా కడగడం ద్వారా కాని పురుగులు మరియు ఏవైనా పదార్థాలు కలిసి ఉంటే వాటిని పూర్తిగా తొలగించి ఆ బియ్యం కాని, మిగతా వంట సామగ్రి కాని వండటానికి ఉపయోగంగా ఉంటేనే ఉపయోగించాలి. 3) వంట మొదలు పెట్టడానికి ముందు %ూూ% కాని/ఒక %జ=% కాని ఒక 5 నిమిషాలు కిచెన్ కి వెళ్ళి పై విధంగా %ఎశీశీ౦% పరిశీలించారా లేదా అని ప్రతి పూటా పర్యవేక్షించాలి. 4) కిచెన్ దగ్గర ఒక నోట్ బుక్ పెట్టి పై విధంగా పరిశీలన చేసినట్లుగా, %జూూఖ ు ూూ/జ=% ఆ నోట్ బుక్ లో ప్రతి పూటా సంతకం. 5) అదే విధంగా, వంట పూర్తయిన తరువాత పిల్లలకి %వతీజవ% చేసే ముందు వండిన పదార్ధలను ఒకసారి పరిశీలించిన తరువాత మాత్రమే విద్యార్థులకు పంపిణీ చేయాలి. పై పంచ సూత్రాలు ప్రతి కేజీబీవీలు విధిగా పాటించాలని సూచించారు. విద్యార్థులతో పాటు సిబ్బంది, ఏఎన్ఎంలు భోజనం చేయాలని సూచించారు. వర్షాకాల సీజనల్‌లో అలర్ట్‌గా ఉండాలన్నారు. నిత్యావసర సరుకుల స్టాక్‌లు పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు, ఉపాధ్యాయుల ఖాళీల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అకౌంట్ అధికారి మధుసూదన్ రెడ్డి, కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## చెట్లే ప్రగతికి మెట్లు – డిసిసిబి జిల్లా ముఖ్య కార్యదర్శి తెల్కపల్లి లక్ష్మయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** చెట్లే దేశ ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య నివారణకు తోడ్పడాలని డిసిసిబి జిల్లా ముఖ్య కార్యదర్శి తెల్కపల్లి లక్ష్మయ్య అన్నారు. జడ్చర్ల మండలం నాగసాల వద్ద గల సింగిల్ విండో గోదాం ఆవరణలో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో 100కు పైగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ చెట్ల వల్ల రాబోయే తరాలకి మంచి జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చెట్లు నాటి రాబోయే తరాలకు చెట్లను కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవనీత కొండల్, కోయిల్‌కొండ మండలం గార్లపాడ్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాదేపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ బి.సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహారెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ సతీష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అప్పాయపల్లి రఘుపతి రెడ్డి, మాజీ ముడా డైరెక్టర్ ఇమ్ము, అల్వాన్పల్లి వెంకటేష్, కే. రఘుమా రెడ్డి, అబ్దుల్ అలీమ్, డీసీసీబీ మేనేజర్ జాఫర్, ఫీల్డ్‌ఆఫీసర్ శివకుమార్, కే.హరి ప్రసాద్, నాగసాల రైతులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా యువతకు కలెక్టర్ శుభాకంక్షలు తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలిపారు. నషా ముక్త్ భారత్ కింద యువతను మాదక ద్రవ్యాల వినియోగం నుండి దూరంగా ఉంచేందుకు సమాజంలో అందరూ కృషి చేయాలని, యువత స్వయంగా సన్మార్గంలో నడిచే విధంగా ప్రతిజ్ఞ చేయించారు.అడిషనల్ ఎస్పీ ప్రతిజ్ఞ చేయించగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత రామదాసు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : పాన్‌గల్, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్, ఖిల్లాఘణపురం, ఏదుల.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

7702532903,
8008622757